# ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (AAS)

ప్రమోషన్ అవకాశాలు లేక ఒకే పోస్టులో ఎక్కువ కాలం పని చేయుచున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈ పథకం G.O.Ms.No. 117 Fin.Plg, Dt. 25.05.1981 ద్వారా Dt. 01.04.1981నుండి ప్రవేశ పెట్టబడింది. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళ ఆధారంగా ఈ పథకం తేది. 01.12.1982 నుండి అమలు చేయబడింది. వేతన సవరణ సంఘం సిఫార్సుల మేరకు ప్రతి పీఆర్‌సీలో ఈ పథకానికి సంబంధించిన ప్రత్యేకంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయబడుతుంటాయి. ప్రభుత్వ ఉద్యోగులకు విడుదల చేయబడే ఉత్తర్వులు, వివరణలుఉపాధ్యాయులకు కూడా యధావిధిగా వర్తింపచేయబడుతుంటాయి. ఇవికాక ఉపాధ్యాయులకు సంబంధించి కొన్ని ప్రత్యేక రాయితీలు (Exemptions) కూడా సాధించుకొనుట జరిగింది.

జిఓ.ఎంఎస్.నం. 96 ఆర్థిక తేది. 20.05.2011 ద్వారా నూతన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం 1.02.2010 నుండి అమలులోకి వచ్చింది. ఈ పథకంలో నాలుగు రకాల స్కేళ్ళు ఉంటాయి.
1. Special Grade 2. SPP-IA/SAPP-IA Scale, 3.SPP-IB/SAPP-IB Scale, 4.SPP-II/SAPP-II Scale.

**1. Special Grade Scale (SG):** ఉద్యోగి ఒక పోస్టులో 6 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తి చేస్తే వారికి ఈ స్కేలు మంజూరు చేయబడుతుంది. ఈ స్కేలు మంజూరుకు ఎటువంటి అదనపు అర్హతలు అవసరం లేదు. ఉద్యోగి పని చేయుచున్న పోస్టుకు సంబంధించిన స్కేలుకు తదుపరి స్కేలు ఎస్‌జి స్కేల్‌గా మంజూరు చేయబడుతుంది. వేతన నిర్ణయం FR 22a(i) read with FR 31(2) ప్రకారం జరుగుతుంది.

**2. A. Special Promotion Post Scale IA (SPP-IA):** ఉద్యోగి ఒకే పోస్టులో 12 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తిచేసినచో వారికి తదుపరి ప్రమోషన్ పోస్టు స్కేలు SPP-IA స్కేలుగా మంజూరు చేయబడుతుంది. ఈ స్కేలు పొందుటకు తదుపరి ప్రమోషన్ పోస్టుకు పూర్తి అర్హతలుకలిగి యుండవలెను మరియు ఆ పోస్టు సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు చెందిన సర్వీసు రూల్సు ప్రకారం రెగ్యులర్ ప్రమోషన్ ఛానల్‌లో యుండవలెను. ఉపాధ్యాయులకు ఈ స్కేలు పొందుటకు కొన్ని రాయితీలు యివ్వడినాయి. క్యాటగిరీ-2 ఉపాధ్యాయుడు 45 సం॥లు నిండితే మొదట ప్రమోషన్‌కు 50 సం॥లు నిండితే తదుపరి ప్రమోషన్లు పొందుటకు డిపార్ట్‌మెంటల్ పరీక్షలు (EO,GO Tests)నుండి మినహాయింపు కలదు. గ్రేడ్-1 పండితులు SOT పాస్ అయిన ఎడల ఈ స్కేలు వస్తుంది. మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు 45 సం॥లు నిండిన ఎడల హెచ్‌ఎం ఎకౌంట్‌టెస్ట్ నుండి మినహాయింపు కలదు. కేటగిరీ-3 వారు పిఏటి పరీక్ష పాస్ అయినచో ఈ స్కేలు పొందుటకు అర్హులు. వేతన నిర్ణయం FR 22a(i) read with FR 31(2) ప్రకారం జరుగుతుంది.

**B. Special Adhoc Promotion Post IA (SAPP-IA):** సర్వీసు నిబంధనల ప్రకారం తదుపరి ప్రమోషన్ ఛానల్ లేనివారికి 12 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తి అయిన ఎడల ఈస్కేలు మంజూరు చేయబడుతుంది. దీనికి ప్రత్యేకమైన అర్హతలు ఏమీ పొందనవసరం లేదు. 6సం॥ల ఎస్‌జి స్కేలుకు తదుపరి స్కేలు SAPP-IA స్కేలుగా మంజూరుచేయబడుతుంది. వేతన నిర్ణయం FR 22a(i) read with FR 31(2) ప్రకారం జరుగుతుంది.

**3. A. Special Promotion Post Scale IB (SPP-IB):** ఒక ఉద్యోగి ఒకే పోస్టులో 18 సం॥ల ఇంక్రిమెంట్ సర్వీసు పూర్తి చేసిన ఎడల ఈ స్కేలు మంజూరు చేయబడుతుంది. సదరు ఉద్యోగికి SPP-IA స్కేలులోనే ఒక ఇంక్రిమెంటు మంజూరు చేయబడుతుంది. ఉద్యోగి నార్మల్ ఇంక్రిమెంట్ తేదీకే తదుపరి ఇంక్రిమెంటు మంజూరు చేయబడుతుంది. కొందరు ఉద్యోగులు 01.02.2010 నాటికి 24 సం॥ల సర్వీసు పూర్తి చేసి అర్హతలు లేని కారణంగా SPP-II స్కేలు పొందలేకపోయినట్లయితే వారికి 18 సం॥ల SPP-IB స్కేలు మంజూరు చేయబడుతుంది.

**B. Special Adhoc Promotion Post Scale IB :** SAPP-I స్కేలు పొందుతూ 18 సంIIల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగికి అదే స్కేలులో ఒక ఇంక్రిమెంటు మంజూరు చేయబడుతుంది. దీనికి ఎటువంటి అదనపు అర్హతలు అవసరములేదు. నార్మల్ ఇంక్రిమెంటు తేదీ కొనసాగుతుంది.

**4. A. Special Promotion Post Scale II (SPP-II):** ఉద్యోగి ఒకే పోస్టులో 24 సంIIల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తి చేసిన ఎడల రెండవ ప్రమోషన్ పోస్టు యొక్క స్కేలు SPP-II స్కేలుగా మంజూరు చేయబడుతుంది. ఈ స్కేలు పొందుటకు రెండవ ప్రమోషన్ పోస్టు యొక్క అర్హతలు పూర్తిగా కలిగి యుండవలెను మరియు ఆ పోస్టు సర్వీసు నిబంధనల ప్రకారం రెగ్యులర్ ప్రమోషన్ ఛానల్‌లో యుండవలెన. సర్వీసు నిబంధనల మేరకు ఆ పోస్టుకు ప్రమోషన్ అర్హతలలో కల్పించిన సడలింపులు ఈ స్కేలు పొందుటకు వర్తిస్తాయి. ఉదా: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు డిగ్రీ, బిఇ.డి అర్హతలు కలిగియుండి 50 సంIIల వయస్సు నిండిన ఎడల డిపార్ట్‌మెంటల్ పరీక్షల నుండి మినహాయింపు పొంది SPP-II స్కేలు పొందవచ్చును. వేతన నిర్ణయం FR 22 a(i) read with FR 31 (2) ప్రకారం జరుగుతుంది.

**B. Special Adhoc Promotion Post Scale II(SAPP-II):** ఉద్యోగి ఒకే పోస్టులో 24 సంIIల ఇంక్రిమెంటల్ సర్వీసు పూర్తిచేసిన సందర్భంలో సర్వీసు నిబంధనల ప్రకారం రెండవ ప్రమోషన్ పోస్టు యొక్క ఛానల్ లేనప్పుడు ఈ స్కేలు మంజూరు చేయబడుతుంది. దీనికి ప్రత్యేకంగా అర్హతలు పొందవలసినవసరం లేదు. ఉద్యోగి అప్పటికి పొందుచున్న స్కేలుకు తదుపరి స్కేలు SAPP-II స్కేలుగా మంజూరు చేయబడుతుంది. వేతన నిర్ణయం FR 22 a(i) read with FR 31 (2) ప్రకారం జరుగుతుంది.

## AAS SCALES

| Pay Scale | Category | Ordinary Scale | SG Scale | SPP-IA<br>SAPP-IA | SPP-IB<br>SAPP-IB | SPP-II<br>SAPP-II |
|---|---|---|---|---|---|---|
| Regrouping Scales 1982 | I<br>II<br>III | 900-1500<br>700-1200<br>530-850 | 1050-1600<br>750-1300<br>550-900 | 1150-1700<br>900-1500<br>700-1200 | | |
| PRC 1986 | I | 1550-3050 | 1810-3230 | 1980-3500 | | 2410-4050<br>Govt. PR<br>2150-3690<br>Mpl, Aided |
| | II | 1280-2440 | 1330-2630 | 1550-3050 | | 1980-3500<br>Govt.PR<br>1810-3230<br>Mpl, Aided |
| | III | 1010-1800 | 1050-1945 | 1280-2440 | | 1550-3050 All |
| PRC 1993 | I<br>II<br>III | 3110-6380<br>2525-5390<br>1975-4010 | 3310-6840<br>2600-5580<br>2075-4270 | 3640-7580<br>3110-6380<br>2525-5390 | | |
| PRC 1999 | I<br>II<br>III | 5980-12100<br>4850-10250<br>3750-7650 | 6350-13000<br>5000-10600<br>3950-8150 | 6950-14425<br>5980-12100<br>4850-10250 | | |
| PRC 2005 | I | 9285-21550 | 10285-24200 | 10285-24200<br>10285-24200 | | 12385-27750<br>11755-26300 |
| | II | 7200-16925 | 7385-17475 | 9285-21550<br>7770-18575 | | 10285-24200<br>8325-19125 |
| | III | 5470-12385 | 5750-13030 | 7200-16925<br>6195-14175 | | 9285-21550<br>6505-15025 |
| PRC 2010 | I | 18030-43630 | 19050-45850 | 19050-45850 | 19050-45850 | 21820-48160<br>20680-46960 |
| | II | 14860-39540 | 15280-40510 | 18030-43630 | 18030-43630 | 18030-43630<br>18030-43630 |
| | III | 10900-31550 | 11530-33200 | 14860-39540<br>11860-34050 | 14860-39540<br>11860-34050 | 18030-43630<br>15280-40510 |

# ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం - అర్హతలు

**ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం స్కేళ్ళు పొందటానికి**

**6 సం॥ల స్కేలు :** (1) ఒక పోస్టులో 6 సం॥ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగి. ఈ స్కేలు పొందుటకు అర్హులు. అదనపు విద్యార్హతలు అవసరం లేదు.

(2) దిగువ పోస్టులో 24 సం॥ల స్కేలు తీసుకొని పదోన్నతి పొందితే పదోన్నతి పోస్టులో 6 సం॥ల స్కేలు మంజూరు చేయబడదు.

**12 సం॥ల స్కేలు :**

| పోస్టు | ప్రభుత్వ / పంచాయితీరాజ్ / మున్సిపల్ పాఠశాలలు | ఎయిడెడ్ |
|---|---|---|
| ఎస్‌జిటి | డిగ్రీ / ఇంటర్ + టిటిసి (లేదా) డిగ్రీ + బిఇడి | డిగ్రీ / ఇంటర్+టిటిసి+పిఎటి (లేదా) డిగ్రీ + బిఇడి |
| పిఇటి | ఇంటర్ / డిగ్రీ+యుజిడిపిఇ+పిఎటి (లేదా) డిగ్రీ+బిపిఇడి | ఇంటర్/డిగ్రీ+యుజిడిపిఇ+పిఎటి (లేదా) డిగ్రీ + బిపిఇడి |
| బాషా పండితులు | స్కూల్ అసిస్టెంట్ (భాష)కు కావలసిన అర్హతలు (లేదా) డిగ్రీ + బిఇడి లేదా పిఎటి | స్కూల్ అసిస్టెంట్ (భాష)కు కావలసిన అర్హతలు లేదా డిగ్రీ + బిఇడి లేదా పిఎటి |
| ఇతర కేటగిరి 3 టీచర్లు | డిగ్రీ / ఇంటర్ + టిటిసి / తత్సమాన + పిఎటి (లేదా) డిగ్రీ + బిఇడి | డిగ్రీ / ఇంటర్ + టిటిసి / తత్సమాన + పిఎటి (లేదా) డిగ్రీ + బిఇడి |
| స్కూల్ అసిస్టెంట్లు | డిగ్రీ + బిఇడి + డిపార్ట్‌మెంట్ పరీక్షలు (లేదా) 45 / 50సం॥ వయస్సు | డిగ్రీ + బిఇడి + డిపార్ట్‌మెంట్ పరీక్షలు ఉత్తీర్ణత (లేదా) 45 / 50 సం॥ వయస్సు |
| స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజస్) | 10+2+3+డిపార్ట్‌మెంట్ పరీక్షలు / 45 లేదా 50 సం॥ వయస్సు (లేదా) ఎస్ఓటి | 10+2+3+డిపార్ట్‌మెంట్ పరీక్షలు / 45 లేదా 50 సం॥ వయస్సు (లేదా) ఎస్ఓటి |

**గమనిక :** ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టు మంజూరు కాని మున్సిపాలిటిలలోని టిటిసి అర్హత కల్గిన ఎస్‌జిటిలు 12 సం॥ల స్కేలు కొరకు పిఎటి పాస్ కావాలి.

**18 సం॥ల స్కేలు :** ఒకే పోస్టులో 18 సం॥ల సర్వీసు పూర్తి చేసి 12 సం॥ల స్కేలు పొందిన ఉద్యోగికి 12 సం॥ స్కేల్లోనే ఒక ఇంక్రిమెంటు యిస్తారు. అదనపు విద్యార్హతలు అవసరం లేదు.

**24 సం॥ల స్కేలు :** ఎస్‌జిటి తత్సమాన కేడర్ల ఉపాధ్యాయులు ఈ స్కేలు పొందటానికి డిగ్రీ + బిఇడి + డిపార్ట్‌మెంట్ పరీక్షలలో ఉత్తీర్ణులై వుండాలి. స్కూల్ అసిస్టెంట్ల అదనపు అర్హతలు అవసరం లేదు.

**డిపార్ట్‌మెంట్ పరీక్షలు :** (1) ప్రభుత్వ / పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు ఇఓ, జిఓ టెస్టులు మరియు తెలుగు స్పెషల్ లాంగ్వేజ్ టెస్టు, హిందీ / ఉర్దూ టెస్టు పాస్ కావాల్సి వుంటుంది. అయితే ఇంటర్ లేదా డిగ్రీలో తెలుగు ఒక ఒక సబ్జెక్టుగా ఉత్తీర్ణత పొందిన వారు తెలుగు లాంగ్వేజ్ టెస్టు వ్రాయనవసరం లేదు. అదే విధంగా 10 తరగతి లేదా ఆ పై తరగతులలో హిందీ / ఉర్దూ ఒక సబ్జెక్టుగా ఉత్తీర్ణత పొందిన వారు హిందీ / ఉర్దూ లాంగ్వేజ్ టెస్టు వ్రాయనవసరం లేదు.

(2) మున్సిపల్ / ఎయిడెడ్ ఉపాధ్యాయులు హెచ్ఎం అక్కౌంట్ టెస్ట్ పాస్ కావాలి.

**కొన్ని మినహాయింపులు :** (1) ఎయిడెడ్ పాఠశాలల్లోని సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు ఆ జిల్లాలో, ఆ మేనేజి మెంట్‌లో స్కూల్ అసిస్టెంట్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టులు లేనిచో 6/12/18/24 సం॥ల స్కేళ్ళు పొందటానికి ఎటువంటి అదనపు అర్హతలు అవసరం లేదు. స్కూల్ అసిస్టెంట్ పోస్టు వుండి ఉన్నత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టు లేనిచో 12/18 (SPP-IA / SPP-IB) స్కేలు పొందిన అనంతరం అదనపు అర్హతలు లేకుండానే 24 సం॥ల(SAPP-II) స్కేలు పొందవచ్చు.

(2) ఎయిడెడ్ / మున్సిపాల్ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు ఎటువంటి అదనపు అర్హతలు లేకుండానే 24 సం॥ల (SAPP-II)స్కేలు పొందవచ్చు.